RNI NO.TELTEL/2022/83842

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

వరంగల్ | సంచిక 294 | సంపుటి 4 | ఆదివారం | 26-07-2026 | పేజీలు 4 | వెల 3/-

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374



## కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్

# రాజీనామా

- నీట్ పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో నిర్ణయం
- ప్రధాని మోదీకి రాజీనామా లేఖ పంపిన ప్రధాన్
- విద్యార్థుల ప్రయోజనాల కోసమే నిర్ణయమని వివరణ

**న్యూఢిల్లీ, జూలై 25 (ప్రభాత గమనం):**

నీట్ పేపర్ లీక్ వ్యవహారం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు వెల్లడించారు. రాజీనామా అనంతరం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించిన ధర్మేంద్ర ప్రధాన్, విద్యార్థుల భవిష్యత్తు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంలో పనిచేస్తూ విద్యార్థుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేశానని పేర్కొన్నారు. నీట్ పరీక్షలో అవకతవకలు వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించిందని, పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. 20 లక్షల మందికి పైగా విద్యార్థుల కోసం రీ-ఎగ్జామ్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. పరీక్షల పారదర్శకత కోసం మొదటి రోజు నుంచే బాధ్యత తీసుకుని పనిచేశానని, ఎగ్జామ్ మాఫియా కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నానని తెలిపారు. జూలై 16న విడుదలైన ఫలితాల్లో పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన అనేక మంది విద్యార్థులు విజయం సాధించడం సంతోషకరమని అన్నారు. గత కొన్ని రోజులుగా నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా, దేశంలో ఉద్రిక్తతలు పెరగకుండా, జాతీయ ఐక్యతను కాపాడాలనే ఉద్దేశంతో రాజీనామా చేసినట్లు ధర్మేంద్ర ప్రధాన్ వివరించారు. తనపై విశ్వాసం ఉంచిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రివర్గ సహచరులు, విద్యాశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. దేశ సేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులోనూ ప్రజల సేవలో కొనసాగుతానని పేర్కొన్నారు.

## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

- గాంధీ నుంచే తాము శాంతిని నేర్చుకున్నాం
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే

2

**న్యూఢిల్లీ, జూలై 25 (ప్రభాత గమనం):**

నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే



వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.



2

## యువత విజయమే

- విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి..
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ వయస్సును 21 ఏళ్లకు తగ్గించే తీర్మానం చేస్తాం
- క్యాండిల్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నీట్ పరీక్షా పత్రాల లీకేజీకి వ్యతిరేకంగా జరిగిన జెన్ జీ ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని తలవంచేలా చేసిందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత పోరాట విజయమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు, ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జెన్ జీ యువత ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ యువత సాధించిన విజయాన్ని కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇది దేశ యువత పోరాట ఫలితమని పేర్కొన్నారు. 58 అంగుళాల ఛాతీ అని చెప్పకునే కేంద్ర ప్రభుత్వాన్ని యువత పోరాటం తలవంచేలా చేసిందని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అందుకు నిదర్శనమన్నారు. నీట్ పరీక్షా పత్రాల లీకేజీ కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇంకుడు గుంతలు పూర్తి చేయాలి

- లక్ష్యం సాధించిన అధికార్లకు సీఎం చేతుల మీదుగా సన్మానం
- ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కొనాలి
- ఇందుకోసం వీబీజీ రామ్‌జీని అమలు చేయాలి
- జీపీ-ఎస్‌పీని పకడ్బందీగా అమలు చేయాలి : మంత్రి సీతక్క

2



## జంతర్ మంతర్‌లో ఆందోళనకు ముగింపు

- కేంద్రమంత్రులతో సీజేపీ ప్రతిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు రూ.కోటి పరిహారం డిమాండ్

## వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్త దారుణ హత్య

2

- ఉర్సుగుట్ట సమీపంలో గొంతుకోసి హత్య
- పాత కక్షలే కారణమన్న స్థానికుల అనుమానం
- ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



## ఇందిరమ్మ టవర్స్ కోసం హెల్ప్‌లైన్

- ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం
- ప్రారంభించిన మంత్రి పొంగులేటి

2






## ధాన్యం పక్కదారి..?

- ధాన్యం కేటాయించినా కదలరు
- కష్టం మిల్లింగ్ కింద బియ్యం ఇవ్వరు
- కోట్ల రూపాయల ధాన్యం కేటాయింపులు చేసినా పట్టించుకోని వైనం

5

ప్రభుత్వం ఎన్ని నిబంధనలు తెచ్చినా మారని రైస్ మిల్లర్ల తీరు

## మల్లన్న సన్నిధికి రైలు



- నేడు కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం
- హాజరుకానున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు
- నాలుగు డెమో రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం
- భక్తులకు ప్రయాణం మరింత సులభం..
- ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతం

2

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

# యువత విజయమే

- విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలి..
- బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ వయస్సును 21 ఏళ్లకు తగ్గించే తీర్మానం చేస్తాం
- క్యాండిల్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 25 (ప్రభాత గమనం):

నీట్ పరీక్షా పత్రాల లీకేజీకి వ్యతిరేకంగా జరిగిన జన్‌జీ ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని తలవంచేలా చేసిందని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా యువత పోరాట విజయమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవడంతో పాటు, ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జన్‌జీ యువత ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, దేశ యువత సాధించిన విజయాన్ని కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇది దేశ యువత పోరాట ఫలితమని పేర్కొన్నారు. 58 అంగుళాల ఛాతీ అని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వాన్ని యువత పోరాటం తలవంచేలా చేసిందని, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అందుకు నిదర్శనమన్నారు. నీట్ పరీక్షా పత్రాల లీకేజీ కారణంగా నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తక్షణమే పరిహారం అందించాలని కోరారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని పేర్కొన్న సీఎం, జన్‌జీకి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో జన్‌జీ ప్రాతినిధ్యం ఒక్క శాతం లోపే ఉందని, దేశ జనాభాలో సుమారు 30 శాతం ఉన్న ఈ తరానికి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసే కనీస వయస్సును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని ప్రకటించారు. పార్లమెంట్‌లో ఈ అంశంపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో బిల్లు ఆమోదం పొందేలా కృషి చేస్తామని తెలిపారు. రాజీవ్ గాంధీ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన విషయాన్ని, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ వయస్సును 21 ఏళ్లకు తగ్గించిన విషయాన్ని గుర్తు చేశారు. జర్మనీ, బ్రిటన్, సింగపూర్ వంటి దేశాల్లో యువతకు రాజకీయ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జన్‌జీ యువత విద్య, ఐటీ వంటి కీలక శాఖలకు నాయకత్వం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన సీఎం, దేశవ్యాప్తంగా యువత గళం మరింత బలంగా వినిపించేలా కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు ఈడీ, సీబీఐ వంటి సంస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. యువత పోరాట స్ఫూర్తి ఇక్కడితో ఆగకుండా దేశవ్యాప్తంగా కొనసాగాలని పిలుపునిచ్చారు.






## మహా టెట్ పేపర్ లీక్ కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

హైదరాబాద్ జూలై 25(ప్రభాత గమనం):

మహారాష్ట్ర టెట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న బిజేంద్ర గుప్తాను బీహార్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి కీలక ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు పోలీసులు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది.

## కొత్త పోచారంలో పారిశుధ్యం భేష్

- అవాస్తవాలను ప్రచారం చేస్తే ఊరుకోం : సర్పంచ్ రమ్య

గార్ల, జులై 25(ప్రభాత గమనం):

గార్ల మండలం కొత్త పోచార గ్రామపంచాయతీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని కొద్దిమంది చేస్తున్న ప్రచారం అవాస్తవమని స్థానిక సర్పంచ్ రమ్య స్పందించారు. ఈ సందర్భంగా శనివారం నాడు పత్రిక ప్రకటన విడు దల చేసి ఆమె మాట్లాడారు.. గ్రామంలో పారిశుధ్యం పచ్చదనం లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డులో నిత్యం తిరుగుతూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కార మార్గాలు చూ పుతున్నామన్నారు. కావాలనే గ్రామంలోని ఓ మహిళ తమ పరిపాలనపై ని త్యం ఆరోపణలు చేస్తూ అవాస్తవాలను ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు ఎన్నికలప్పుడే చూపించాలి కానీ గ్రామ అభివృద్ధి పై బురద చల్లోదని హితవు పలికారు. పారదర్శకంగా పనిచేస్తున్న మాపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా హెచ్చరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

## ఏవోయూలో డిగ్రీ, పీజీ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

- ప్రవేశాల పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి
- యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం
- ఆగస్టు 7 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపునకు అవకాశం

హైదరాబాద్, జూలై 25 (ప్రభాత గమనం):

డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల ప్రవేశాల పోస్టర్‌ను శనివారం వైస్–ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొ. ఘంటా చక్రపాణి మాట్లాడుతూ బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ కోర్సులతో పాటు ఎంఏ (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, అర్థశాస్త్రం, చరిత్ర, ప్రభుత్వ పాలనా శాస్త్రం, రాజనీతి శాస్త్రం, సామాజిక శాస్త్రం, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్), ఎంకాం, ఎంబీఏ, ఎంబీఏ (హెచ్‌హెచ్‌సీఎం), ఎమ్మెస్సీ (వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, పర్యావరణ శాస్త్రం, గణితశాస్త్రం, అనువర్తిత గణితశాస్త్రం), ఎంఎల్ఐఎస్‌సీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని తెలిపారు. డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతతో పాటు పదో తరగతి అనంతరం రెండేళ్ల డిప్లొమా, ఐటీఐ, పాలిటెక్నిక్ లేదా ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులు కూడా అర్హులని వివరించారు. కోర్సుల అర్హతలు, ఫీజులు, ఆన్‌లైన్ దరఖాస్తు తదితర పూర్తి వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్లలో పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్‌కు సంబంధించిన సందేహాల నివృత్తి కోసం సమీప అధ్యయన కేంద్రాన్ని లేదా యూనివర్సిటీ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు. ట్యూషన్ ఫీజు చెల్లింపునకు చివరి తేదీ ఆగస్టు 7, 2026 అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ ప్రొ. జి. పుష్ప చక్రపాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్. విజయకృష్ణ రెడ్డి, విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ వై. వెంకటేశ్వర్లు, వీసీ ఓఎస్డీ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్, ఎస్డీ అండ్ వీటీసీ డైరెక్టర్ ప్రొ. పల్లవి కాబ్దే తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనకు ముగింపు

- కేంద్రమంత్రులతో సీజేపీ ప్రతిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామీ
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్

న్యూఢిల్లీ,ప్రభాతగమనం జులై 25:

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనపై జంతర్‌మంతర్ వద్ద కొనసాగిన ఆందోళనకు తెరపడింది. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో జరిగిన చర్చలు ఫలప్రదం కావడంతో సీజేపీ (కాక్రోచ్ జనతా పార్టీ) తమ ఆందోళనను విరమిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర విద్యాశాఖ మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తమ తొలి విజయమని సీజేపీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఢిల్లీకే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను నాలుగు రోజుల్లో ఎత్తివేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని వెల్లడించారు. భవిష్యత్‌లో శాంతియుత నిరసనల్లో పాల్గొనే విద్యార్థులను కేసులతో వేధించబోమని కేంద్రం స్పష్టమైన హామీ ఇచ్చిందని సీజేపీ నేతలు తెలిపారు. నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం చెల్లించే అంశంపై కూడా కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. తాము రూ.1 కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. చర్చల అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డా మాట్లాడుతూ, విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించేందుకు ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. పరీక్షల నిర్వహణ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధిత విద్యార్థుల కుటుంబాలకు నిబంధనల మేరకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఐక్య పోరాట ఫలితమని పేర్కొన్నారు. యువత శక్తిని దేశం గుర్తించిందని, ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేసిన పోరాటం విజయవంతమైందన్నారు. అయితే తమ ప్రధాన డిమాండ్లలో కొన్ని ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, అవి నెరవేరే వరకు ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## కొమురవెల్లి మల్లన్న సన్నిధికి రైలు

- నేడు కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం
- హాజరుకానున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు
- నాలుగు డెమో రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం
- భక్తులకు ప్రయాణం మరింత సులభం..
- ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతం




సిద్దిపేట, జూలై 26 (ప్రభాత గమనం):

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి క్షేత్రానికి దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైల్వే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. కొమురవెల్లి పుణ్యక్షేత్రం రైల్వే స్టేషన్‌ను సోమవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్‌రావు ప్రారంభించనున్నారు. కొమురవెల్లి శ్రీ మల్లన్న ఆలయానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఇప్పటి వరకు రైల్వే సౌకర్యం లేక భక్తులు రోడ్డు మార్గానికే పరిమితమయ్యారు. కొత్తగా ప్రారంభమైన రైల్వే స్టేషన్‌తో భక్తుల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. దక్షిణ మధ్య రైల్వే షెడ్యూల్ ప్రకారం సికింద్రాబాద్–సిద్దిపేట మార్గంలో నడిచే నాలుగు డెమో రైళ్లకు కొమురవెల్లి స్టేషన్‌లో అధికారికంగా హాల్టింగ్ కల్పించారు. దీంతో భక్తులు రైలు ద్వారా నేరుగా కొమురవెల్లికి చేరుకుని స్వల్ప సమయంలోనే మల్లన్న ఆలయానికి వెళ్లే అవకాశం లభించనుంది. భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం రూ.5.63 కోట్ల వ్యయంతో ఈ స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో నిర్మించింది. 450 మీటర్ల పొడవైన హై–లెవెల్ ప్లాట్‌ఫారం, విశాలమైన వెయిటింగ్ హాల్, టికెట్ కౌంటర్లు, తాగునీటి సౌకర్యం, మహిళలు, పురుషులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియా వంటి వసతులు ఏర్పాటు చేశారు. స్టేషన్ ముఖద్వారం, గోడలపై మల్లన్న స్వామి వైభవాన్ని ప్రతిబింబించే మ్యూరల్ చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రాజీవ్ రహదారికి సమీపంలో స్టేషన్ ఉండటంతో రైలు దిగిన భక్తులు ఆలయానికి సులభంగా చేరుకునే అవకాశం ఉంది. ఈ స్టేషన్ ప్రారంభంతో భక్తుల సంఖ్య మరింత పెరగడంతో పాటు స్థానిక వ్యాపారాలు, హోటళ్లు, రవాణా రంగానికి కూడా ఊతం లభిస్తుందని అధికారులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొమురవెల్లి క్షేత్ర అభివృద్ధికి ఈ రైల్వే స్టేషన్ కొత్త మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంటున్నారు.

## ఇందిరమ్మ టవర్స్ కోసం హెల్ప్‌లైన్

- ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం
- ప్రారంభించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,ప్రభాతగమనం,జులై 25:

క్యూర్ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ గృహాల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 040–24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కాల్ సెంటర్ సేవలు అందుబాటులో ఉంటాయని మంత్రి తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో దరఖాస్తుదారులకు సమాచారం అందించనున్నారు. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేస్తూ, ఆధార్ కార్డు ఒక్కటే సరిపోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో ఇతర పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. అయితే, రూ.10 వేల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ ను యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఒకవేళ ప్లాట్ కేటాయించకపోతే అదే బ్యాంకు ఖాతాకు ఈ మొత్తం తిరిగి జమ చేయనున్నట్లు వెల్లడించారు. క్యూర్ పరిధిలో కనీసం 10 సంవత్సరాలు నివాసం ఉండాలని మంత్రి తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు మాత్రమే స్వీకరిస్తారని పేర్కొన్నారు. అలాగే క్యూర్ లేదా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఇప్పటికే సొంత ఇల్లు లేదా స్థలం ఉన్నవారు ఈ పథకానికి అర్హులు కాదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. అర్హుల సంఖ్య అందుబాటులో ఉన్న ప్లాట్ల కంటే ఎక్కువగా ఉంటే లాటరీ విధానంలో కేటాయింపులు చేపడతారని తెలిపారు. ఇందిరమ్మ టవర్స్‌లో ప్లాట్ ధర రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉండగా, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందిస్తుందని స్పష్టం చేశారు. మిగిలిన మొత్తంలో లబ్దిదారుడు తన వాటాగా రూ.6 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## వరంగల్‌లో కాంగ్రెస్ కార్యకర్త దారుణ హత్య

- ఉర్సుగుట్ట సమీపంలో గొంతుకోసి హత్య
- పాత కక్షలే కారణమన్న స్థానికుల అనుమానం
- ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

వరంగల్, జూలై 25 (ప్రభాత గమనం):



వరంగల్ నగరంలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. ఉర్సుగుట్ట సమీపంలో కాంగ్రెస్ కార్యకర్త మాడ అనిల్ (23)ను గుర్తు తెలియని దుండగులు గొంతుకోసి హత్య చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికుల సమాచారం ప్రకారం ఉర్సుగుట్ట సమీపంలో మాడ అనిల్ అనే యువకుడిని దుండగులు కిరాతకంగా గొంతుకోసి హత్య చేశారు. పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్‌కు చెందిన మహేష్ ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, దీనిపై పోలీసులు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ చేయలేదు. ఘటనాస్థలానికి చేరుకున్న ఏజే మిల్స్ కాలనీ పోలీసులు ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల వరుస నేర ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వరంగల్ నగరంలో శాంతిభద్రతలపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. నిందితులను త్వరితగతిన గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

## ఆగస్టు 15 వరకు లక్ష

# ఇంకుడు గుంతలు పూర్తి చేయాలి

- లక్ష్యం సాధించిన అధికార్లకు సీఎం చేతుల మీదుగా సన్మానం
- ఎల్‌నినోను సమర్థవంతంగా ఎదుర్కొనాలి
- ఇందుకోసం వీబీజీ రామ్‌జీని అమలు చేయాలి
- జీపీ-ఎస్‌ఏపీని పకడ్బందీగా అమలు చేయాలి : మంత్రి సీతక్క



హైదరాబాద్, ప్రభాతగమనం,జూలై 25:

ఆగస్టు 15వ తేదీలోపు రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ లక్ష్యాన్ని అత్యుత్తమంగా సాధించిన అధికారులు, గ్రామ పంచాయతీలు, ప్రజాప్రతినిధులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానిస్తామని తెలిపారు. ఇది కేవలం లక్ష్య సాధన కాదని, రాష్ట్ర భవిష్యత్ జల సంరక్షణకు బలమైన పునాది వేయడమేనని పేర్కొన్నారు. శనివారం సచివాలయం నుంచి స్పెషల్ సీఎస్ దానకిషోర్, కమీషన్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమీషనర్ శ్రీలక్ష్మీ లతో కలిసి మంత్రి సీతక్క జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు, జిల్లా పంచాయతీ అధికారులు, సీఈవోలు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీ జీ రాం జీ అమలు, తెలంగాణ జలసిరి పనులు, జీపీఎస్‌ఏపీ రూపకల్పనపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీ నుంచి జిల్లాల వారీగా స్వయంగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తానన్నారు. ప్రతి జిల్లాలో పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులను బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ప్రతి సోమ, మంగళ, బుధవారాల్లో తప్పనిసరిగా గ్రామసభలు నిర్వహించి, వీబీ జీ రాంజీ పరిధిలో ఉన్న 318 రకాల పనులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా గుర్తించి వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామసభలే అభివృద్ధి కార్యాచరణకు కేంద్ర బిందువుగా ఉండాలని అన్నారు. తెలంగాణ జలసిరి కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన అమలు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించే ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊటకుంటు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో పనుల అమలు, పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కోసం మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, ఎంపీడీఓ, ఏపీఓ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. ఈ కమిటీ ప్రతి పనిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వీబీ జీ రాం జీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో మరింత వేగవంతంగా అమలు చేయాలని, తెలంగాణ జలసిరి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సీతక్క అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణగా గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను శాస్త్రీయంగా రూపొందించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడం అత్యంత ప్రాధాన్యమని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో అధికారులు పని చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు నీటి సంరక్షణ పనులను పెద్దఎత్తున చేపట్టాలని సూచించారు. జలసిరి కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రజా భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంటకు ఫార్మ్ పాండ్, ప్రతి ఊరికి ఊట కుంట, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను లక్ష్యంగా పెట్టుకుని పనులను వేగంగా ప్రారంభించాలని ఆదేశించారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చే ఈ కార్యక్రమం భవిష్యత్ నీటి భద్రతకు కీలకమని పేర్కొన్నారు. గ్రామాల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, భవిష్యత్ అభివృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక – జీపీ–ఎస్‌ఏపీ ను రూపొందించాలని మంత్రి సూచించారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలి

- ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయాలి
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర డిమాండ్

హైదరాబాద్, జులై 25(ప్రభాత గమనం):

విద్యార్థులకు బకాయిపడిన 11వేల కోట్ల రూపాయల ఫీజులను వెంటనే చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నింటినీ భర్తీ చేయాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థులు,యువత ఆగ్రహావేశాలకు గురి కాకముందే వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు.విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన 11వేల కోట్ల ఫీజు రియంబర్స్ మెంట్,స్కాలర్ షిప్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం శనివారం కొత్తగూడెం కమ్మ సంఘం భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసింది.బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు,ఆ తర్వాత విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యార్థి,యువ



జన వ్యతిరేక విధానాలను ఎండగట్టారు.నీట్ ప్రశ్నాపత్రం లీక్ ను నిరసిస్తూ విద్యార్థులు,యువత దేశవ్యాప్తంగా పలుచోట్ల ఆందోళనకు దిగడంతో బెంబేలెత్తిన ప్రధాని నరేంద్రమోడీ మధ్య రాత్రి కూడా స్పందించారని, మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని, విద్యార్థులు, నిరుద్యోగ యువత,ఉద్యోగులు, కార్మికులు, రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించని కారణంగా కాలేజీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ బకాయిలు కూడా పెరిగిపోతున్నాయని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలంటూ యువత పోరుబాట పట్టారన్నారు.గోదావరి నీళ్లను సద్వినియోగంలోకి తేకుండా వృధాగా సముద్రం పాలవుతుంటే రేవంత్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ఎన్నికలకు 432 హామీలిచ్చి,6 గ్యారంటీలు ప్రకటించి భద్రాచలం రాముల వారితో సహా కనబడ్డ ప్రతి దేవుని మీద ఒట్లేసి, అబద్ధాలు చెప్పి, మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఎంపీ వద్దిరాజు విమర్శించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 56వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ను 3కోట్ల దాక తీసుకుపోయి అన్ని విధాలా అభివృద్ధి చేస్తే, కాంగ్రెస్ పాలకులు ఆగం పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజుల బకాయిలను విడతల వారీగా చెల్లించాలని,లేనట్లయితే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక చెల్లిస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మి,మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, నాయకులు దళ్ సింగ్ నాయక్,లక్కినేని సురేందర్,రంగనాథ్,తొగరు రాజశేఖర్, మల్హోత్రా సాగర్,లావుడ్య సత్యనారాయణ,రాజు గౌడ్,అనుదీప్,నవతన్,వగ్గెల పూజ,జగడం కిరణ్, రమాకాంత్,కన్నిలతో పాటు పలు విద్యార్థి, యువజన,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# జస్టిస్ విజయసేనారెడ్డిని కలిసిన వరంగల్ సీపీ శ్వేత

- న్యాయవ్యవస్థ–పోలీస్ వ్యవస్థల సమన్వయంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలని ఆకాంక్ష

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శనివారం హన్మకొండ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో న్యాయ వ్యవస్థ, పోలీసు శాఖల మధ్య సమన్వయం, ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో పోలీసుల పాత్ర, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై పరస్పర మర్యాదపూర్వకంగా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీసు సేవలు అందించేందుకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మహిళలు, పిల్లల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ప్రజల్లో చట్టాలపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మర్యాదపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీ అనంతరం కమిషనర్ ఎన్. శ్వేత న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజాసేవలో ఆయన మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్ విరాళం..

- సన్మానించిన దామెర ఎస్సై.. వీరభద్రరావు

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో:

దామెర, ప్రజల భద్రత, నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేపట్టే లక్ష్యంతో ల్యాదల్ల గ్రామంలో రెండు ట్రిపుల్ లెన్స్ సీసీ కెమెరాలను (రూ.27 వేల విలువైనవి) అందజేసిన గ్రామ సర్పంచ్ బొంకురి రవిని దామెర ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నివారణతో పాటు నేరస్థులను త్వరగా గుర్తించేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రస్తుతం ల్యాదల్ల గ్రామంలో ఇప్పటికే 11 సీసీ కెమెరాలు పనిచేస్తున్నప్పటికీ, ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో మరో రెండు కెమెరాలను అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా భద్రత పట్ల సర్పంచ్ బొంకురి రవి చూపుతున్న చొరవను కొనియాడిన ఎస్సై, ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు వచ్చి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# 'సర్' డిజిటలైజేషన్ ను పరిశీలించిన కలెక్టర్

మహబూబాబాద్, జులై 25(ప్రభాత గమనం):

శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించి, సవరణ డిజిటలైజేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఫార్మ్స్ పంపిణీ చేసి తిరిగి బిఎల్ఓ కు రాణి వాటి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి డిజిటలైజేషన్ చేయాలని, ప్రతి ఇంటింటికి తిరిగి వారి యొక్క వివరాలు తీసుకోవాలన్నారు. అందుకోసం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఎల్వో లు, సూపర్వైజర్లు, అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసే ఆగస్టు మూడు లోపు ఫార్మ్స్ సమర్పించాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించబడుతున్న (నరసింహుల పేట) సాంఘిక సంక్షేమ శాఖ బాలికల పాఠశాల, వసతి గృహాన్ని తనిఖీ చేసి పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడారు, అనంతరం తరగతి గదులు, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశీలించి, విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు. అందుతున్న విద్యా సౌకర్యాలు, డైట్ మెనో గురించి ఆరా తీశారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఖచ్చితమైన డైట్ మెనో ను అమలు చేయాలని, ప్రతి సబ్జెక్టు పై అవగాహన పట్టు వచ్చే విధంగా విద్య బోధనలు అందించాలని, ఇంగ్లీష్ నాలెడ్జ్ కూడా విద్యార్థులకు అందించాలని, ఉపాధ్యాయుల హాజరు



శాతం కచ్చితంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఎడ్యుకేషన్, హెల్త్, సానిటేషన్, న్యూట్రిషన్, లపై అవగాహన ఉండేవిధంగా చూడాలని తెలిపారు. పిల్లలకు, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, బాలికల యొక్క ఆరోగ్య మానసిక స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, ఉపాధ్యాయులను ఆదేశించారు. ఏలాంటి సమస్యలు ఉన్న తక్షణమే తమ నోటీసు తీసుకురావాలని తెలిపారు.



# తాడ్వాయి పీఎస్‌ను సందర్శించిన ఎస్పీ

- పెండింగ్ కేసుల పురోగతిపై ఆరా
- ఆన్లైన్ నమోదుపై పరిశీలన
- సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి
- నిష్పాక్షిక సేవలు అందించాలని అధికారులకు ఆదేశం

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో:

ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపీ తనిఖీల్లో భాగంగా తాడ్వాయి పోలీస్ స్టేషన్ ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ సందర్భనలో ఎస్పీ మొదటగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరంపోలీస్ స్టేషన్ చుట్టూ కలియ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించారు. రోడ్డు ప్రమాద కేసులలో ఉన్న వాహనాల యొక్క పురోగతిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం రిసెప్షన్ అధికారి తో మాట్లాడుతూ ఫిర్యాదారులతో మర్యాదగా వ్యవహరించాలని దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులలో పురోగతిని సమీక్షించారు. ఎప్పటికప్పుడు కేసులలోని దర్యాప్తును వినవెంటనే ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు.అనంతరం రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. కేస్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని ఆదేశించారు. రౌడీ శీటర్ల పైన తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని అధికారులను మరియు సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ వార్షిక తనిఖీలు ములుగు డిఎస్పి రవీందర్, పస్ర సీఐ దయాకర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఐక్యత ముందు కేంద్ర ప్రభుత్వం తలవంచింది

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాట విజయమే
- ఉద్యమానికి మద్దతుగా నిలిచాం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

హైదరాబాద్ జులై 25(ప్రభాత గమనం):

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం పూర్తిగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థుల విజయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఈ విజయానికి ఏ రాజకీయ పార్టీ ప్రమేయం లేదని, ఇది కేవలం విద్యార్థుల ఐక్యత, పట్టుదల, పోరాట స్ఫూర్తి సాధించిన విజయమని స్పష్టం చేశారు. విద్యార్థులు సంకల్పిస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని, ఎంతటి ప్రభుత్వాన్నైనా ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాల ద్వారా తలవంచించగలరని ఈ ఉద్యమం మరోసారి నిరూపించిందని అన్నారు. విద్యార్థి శక్తి ముందు అధికార పార్టీ అహంకారం నిలవలేదని పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రస్తుతం అధికారంలో ఉన్న అన్ని ప్రభుత్వాలకు ఒక గట్టి హెచ్చరిక అని తీన్మార్ మల్లన్న అన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, అవినీతి, అక్రమాలకు పాల్పడే ప్రభుత్వాలు ఇకపై ప్రజల ఉద్యమాలకు మరీ ముఖ్యంగా విదార్థి కేంద్రంగా నడిచే ఉద్యమాలకు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. కాక్రోక్ జనతా పార్టీ, విద్యార్థులు చేపట్టిన ఉద్యమా



నికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొదటి రోజు నుంచే పూర్తి మద్దతు అందిస్తోందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా కాక్రోక్ జనతా పార్టీ చేపట్టే ప్రతి ప్రజా ఉద్యమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలుస్తుందని, ప్రజల హక్కుల కోసం జరిగే ప్రతి పోరాటంలో తమ పార్టీ భాగస్వామిగా ఉంటుందని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.





# అరుణాచలంలో విషాదం

- మోక్ష మార్గంలో ఇరుక్కుని భక్తుడు మృతి

హైదరాబాద్, జులై 25(ప్రభాత గమనం):

తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలేశ్వర గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఇడుక్కు పిల్లయ్యార్ మోక్ష మార్గం లో ఇరుక్కుపోయిన ఆంధ్రప్రదేశకు చెందిన ఓ భక్తుడు ఊపిరాడక మృతి చెందాడు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మణికుమార్ (36) తన కుటుంబ సభ్యులతో కలిసి తిరువణ్ణామలైలోని శ్రీ ఉన్నాములయ్యమ్మన్ సమేత అరుణాచలేశ్వర స్వామి ఆలయానికి దర్శనానికి వెళ్లాడు. అనంతరం రాత్రి సుమారు 11 గంటల సమయంలో గిరిప్రదక్షిణ మార్గంలో ఉన్న ఇడుక్కు పిల్లయ్యార్ ఆలయానికి చేరుకున్నాడు. దీన్ని మన తెలుగువారు మోక్ష మార్గం అని పిలుస్తారు. గుహ ఆకారంలో ఉండే ఈ ఆలయంలో భక్తులు వెనుక ద్వారం నుంచి పడుకుని లోపలికి వెళ్లి, ఇరుకైన మార్గంలో పాకుతూ ముందువైపు ద్వారం గుండా బయటకు వస్తుంటారు. అయితే మణికుమార్ శరీరాకృతి లావుగా ఉండటంతో గుహ మధ్యలోనే ఇరుక్కుపోయాడు. కుటుంబ సభ్యులు, ఇతర భక్తులు బయటకు తీసేందుకు ప్రయత్నించినా సాధ్యపడలేదు. దీంతో ఆయనకు ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కొంత సేపటి తర్వాత ఇతర భక్తులు తీవ్రంగా శ్రమించి ఆయనను గుహ నుంచి బయటకు తీసి 108 అంబులెన్స్లో తిరువణ్ణామలై ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునే లోపే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం




- జిల్లా నేతలతో పార్టీ అధినేత చర్చలు
- తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీలో చేరిన పలువురు ముఖ్య నాయకులు

హైదరాబాద్, జులై 25(ప్రభాత గమనం):

ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కార్యాచరణపై తీన్మార్ మల్లన్న వారితో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కీలక దిశానిర్దేశం చేశారు.ఈ భేటీ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు తీన్మార్ మల్లన్న సమక్షంలో పార్టీలో చేరారు. వారికి మల్లన్న కండవా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వారికే పార్టీలో తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. మల్లన్న నాయకత్వంలో పనిచేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని, జిల్లాలో పార్టీ విజయానికి శ్రమిస్తామని చేరిన నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ నగేష్ ముదిరాజ్ ,రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ యాదవ్ ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ ,సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలతా ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ ,మెదక్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి గౌడ్ ,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతి , జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి నర్సింగ్ ,షాదుల్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ,జహీరాబాద్ ఇంచార్జ్ నర్సింహ,మెదక్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ రవీందర్,ఉమ్మడి మెదక్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ హర్ష,మెదక్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# గార్లలో వార్డు సభ్యుల శిక్షణ ముగింపు

- సర్టిఫికెట్లు పంపిణీ చేసిన ఎంపీడీఓ

గార్ల, జూలై 25 ( ప్రభాత గమనం):

స్థానిక గార్ల గ్రామపంచాయతీ రైతు వేదికలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలో ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరై, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో గోపాలపురం కాంగ్రెస్ పార్టీ 4వ వార్డు మెంబర్ చింతల కోటేశ్వరరావు అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. సర్టిఫికెట్ స్వీకరించిన అనంతరం వార్డు మెంబర్ చింతల కోటేశ్వరరావు మాట్లాడుతూ... ఈ నాలుగు రోజుల శిక్షణ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని వ్యాఖ్యానించారు. పంచాయతీ రాజ్ వ్యవస్థపై, పాలనాపరమైన అంశాలపై స్పష్టమైన అవగాహన పెరిగిందని, దీనిద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడానికి అవకాశం లభిస్తుందని తెలిపారు.గ్రామంలో పారదర్శక పాలన అందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ ముగింపు కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# 5వ షెడ్యూల్ ప్రాంతాల రక్షణకు జీవోను తేవాలి

- 100% ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కల్పించాలి
- మిగిలిన రైతు రుణమాఫీని తక్షణమే విడుదల చేయాలి
- సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావుకు 'తెలంగాణ గిరిజన సమాఖ్య' వినతి

గార్ల, జూలై 25 ( ప్రభాత గమనం):

ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన, ఆదివాసీల మనుగడను, వారి విశిష్ట సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరిరక్షించేందుకు ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని తెలంగాణ గిరిజన సమాఖ్య డిమాండ్ చేసింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతాలకు పరిపూర్ణ స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ, గతంలో రద్దయిన జీవో నంబర్ 03 స్థానంలో గిరిజనులకు 100% ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా నూతన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని కోరింది.ఈ మేరకు శనివారం టిజిఎస్ జిల్లా కార్యదర్శి మలోత్ రవీందర్ నాయక్, భూక్యా హరినాయక్ ఆధ్వర్యంలో నాయకులు సిపిఐ శాసనసభా పక్ష నేత కూనంనేని సాంబశివరావుకు స్థానిక ఎమ్మెల్యే ద్వారా ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.రద్దయిన జీవో నంబర్ 03 స్థానంలో ఏజెన్సీ ప్రాంత గిరిజన యువతకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చట్టబద్ధమైన కొత్త జీవోను తీసుకురావాలి.. 2 లక్షల లోపు రుణమాఫీ వర్తించని అర్హులైన రైతులందరికీ తక్షణమే నిధులు విడుదల చేసి, పూర్తి స్థాయిలో రుణమాఫీని వర్తింపజేయాలి.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య నాయకులు భూక్యా పూల్సింగ్, బానోత్ కిషన్, డి. వీరన్నలతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఎస్టీ కార్పొరేషన్ రుణాల పేరుతో రూ.1.85 లక్షల టోకరా..

**ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :**

మహబూబాబాద్ జిల్లా లొ తాను నీతి ఆయోగ్ డైరెక్టర్‌నని చెప్పుకుని, ఎస్‌టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయిస్తానంటూ పలువురి నుంచి సుమారు రూ.1.85 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిని మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు టౌన్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి తెలిపారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, గూడూరు మండలం చెర్ల తండాకు చెందిన బోడ మహేష్ (36) ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి, ముఖ్యంగా ఎస్‌టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పిస్తానని చెప్పి బాధితుల నుంచి నగదు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ రుణాలు, సబ్సిడీలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలను మాత్రమే సంప్రదించాలని, ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమా మరియు సిబ్బంది పాల్గొన్నారు

# వరికి స్వస్తి.. పప్పుధాన్యాల వైపు అడుగులు!

- సోమవారం నుంచి కేసముద్రం రైతు వేదికలో 'విత్తన మేళా'
- అందుబాటులో కంది, పెసర, మినుము, అలసంద విత్తనాలు
- డీలర్లకు మండల వ్యవసాయ అధికారి కఠిన ఆదేశాలు

**కేసముద్రం, జులై 25 (ప్రభాత గమనం):**



ప్రస్తుతం ఆవహించిన 'ఎల్–నినో' ప్రభావంతో వర్షపాతం సరిగా లేక, ఈసారి వరి సాగు చేయాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్న రైతులకు తోడ్పాటునందించేందుకు వ్యవసాయ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నీటి ఎద్దడిని తట్టుకునేలా తక్కువ నీటితో పండే పప్పుధాన్య పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వచ్చే సోమవారం నుండి మండల రైతు వేదికలో ప్రత్యేకంగా 'విత్తన మేళా నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెల్లడించారు.ఈ విత్తన మేళా సందర్భంగా మండలంలోని విత్తన విక్రయ డీలర్లందరికీ వ్యవసాయ శాఖ పలు స్పష్టమైన సూచనలు చేసింది.రైతులకు కావాల్సిన కంది, పెసర, మినుము, ఉలవలు, అలసందలతో పాటు వారు కోరే ఇతర రకాల విత్తనాలను కూడా తగినంత పరిమాణంలో డీలర్లు సిద్ధంగా ఉంచుకోవాలి.సోమవారం నుంచి రైతు వేదిక ప్రాంగణంలోనే ఈ విత్తనాల విక్రయాలు జరపాల్సి ఉంటుంది.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కల్తీ లేని నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులో ఉంచాలి.సమయానికి విత్తనాలు అందించి విత్తన మేళాను విజయవంతం చేయడంలో డీలర్లందరూ పూర్తి సహకారం అందించాలని, అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి హెచ్చరించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు.




# ఈనెల 26వ తేదీతో రిజిస్ట్రేషన్‌కు ముగింపు

- డిగ్రీ అడ్మిషన్లు పొందాలని సూచన

**కేసముద్రం జులై 25(ప్రభాత గమనం):**

కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్ట్ ప్రత్యేక విడత కౌన్సిలింగ్ ఈనెల 26వ తేదీతో రిజిస్ట్రేషన్ గడువు ముగియనుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈనెల 26వ తేదీలోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈనెల 27 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చన్నారు. కళాశాలలో బీఏ (కంప్యూటర్ అప్లికేషన్స్), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంపీసీఎస్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే ఇతర కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులు కూడా వెబ్ ఆప్షన్ల ద్వారా కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకునే అవకాశం ఉందన్నారు. చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు కోరారు.

# ఉప్పరపల్లిలో వైభవంగా బీరన్న బోనాలు

- భక్తశ్రద్ధలతో బోనమెత్తిన కురమ మహిళలు
- ఆలయంలో ప్రత్యేక పూజలు

**కేసముద్రం జూలై 25 (ప్రభాత గమనం):**

తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని బీరన్న గుడిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే కురుమ సంఘ మహిళలు కొత్త కుండల్లో బోనం వండి, పసుపు కుంకుమ, వేపాకులతో అలంకరించి డప్పులు, భజనలతో గుడికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం బీరన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప్పరపల్లి సర్పంచ్ ఏర్పుల సునీత కుమార స్వామి పాల్గొని బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కురుమ సంఘ ఐక్యతను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కురుమ కులానికి బీరన్న స్వామి ఆరాధ్య దైవమని, ఆయన ఆశీస్సులతో కురుమ కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ప్రభుత్వం కురుమల సంక్షేమానికి, గొర్రెల పంపిణీ పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గొల్ల కంచ కరుణాకర్, డైరెక్టర్స్ కుండే చంద్రయ్య, అల్లి వెంకన్న, మరాఠీ కొమరయ్య, కంకల దేవయ్య, కంచ రాములు, కుండే వెంకన్న కంకల శ్రీను , కంచ శ్రీనివాస్, కుండే మహేందర్, యార మధు, కంచ అశోక్, కంచ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవ సోదరులకు 70 టీ-షర్టులు పంపిణీ

**అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్**



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి దేవస్థానంలో బీరప్ప కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నాయి.ఈ వేడుకల సందర్భంగా బీరప్ప కురుమ యువజన సంఘం ప్రతినిధులు, సభ్యుల విజ్ఞప్తి మేరకు ప్రముఖ సామాజిక వేత్త, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ స్పందించి, సంఘంలోని 70 మంది యువకులకు ఉచితంగా టీ–షర్టులను అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ — "గ్రామీణ ప్రాంతాల్లో మన సాంప్రదాయాలను, ఆధ్యాత్మిక మూలాలను కాపాడుకునేలా నిర్వహించే కార్యక్రమాలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. సమాజ సేవే ధ్యేయంగా ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు.ఫౌండేషన్ సేవలను కొనియాడిన బీరప్ప కురుమ సంఘం ప్రతినిధులు తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి టీ–షర్టులు అందించిన సమ్మయ్య గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో, సామాజిక కార్యక్రమాల్లో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పలుస పద్మ వెంకన్న (8వ వార్డు), తండా సంపత్ (9వ వార్డు)లతో పాటు ఫౌండేషన్ టీం ప్రతినిధులు, గ్రామ ప్రముఖులు పలుస రాకేష్, ఎసల్ల సత్యనారాయణ, కొమ్మనబోయిన రంజిత్, సీలోజు విజేందర్ పాల్గొన్నారు.అలాగే బీరప్ప కురుమ సంఘం సభ్యులు యారా ముత్తయ్య, కంచ కట్టయ్య, కంకల శ్రీనివాస్, కంకల బీరయ్య, కంకల సుమన్, కంచ కుమారస్వామి, కంకల ఐలయ్య, కుండే రతన్, కుండే మహేందర్, అల్లి అశోక్, కంచ ఐలయ్య, కంకల కుమారస్వామి, కంకల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల పోరాట ఫలం రాంపురం హైలెవెల్ బ్రిడ్జి

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- రాంపురం హై-లెవెల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన కొత్తగూడెం ఎమ్మెల్యే
- నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

**గార్ల , జూలై 25 (ప్రభాత గమనం):**



గార్ల మండల పరిధిలోని రాంపురం వద్ద రూపుదిద్దుకుంటున్న హై–లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని, నిర్మాణ తీరును ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని విలేకరులతో మాట్లాడుతూ— స్థానిక రాంపురం చెక్ డ్యామ్ తక్కువ ఎత్తులో ఉండడం వల్ల వర్షాకాలంలో వరద నీరు వచ్చి చేరి నెలల తరబడి రాకపోకలు స్తంభించిపోయేవని గుర్తుచేశారు. దీనివల్ల రాంపురం, మద్దివంచ గ్రామ పంచాయతీలతో పాటు చుట్టుపక్కల అనేక గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవించేవారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చేందుకు సిపిఐ ఆధ్వర్యంలో దశాబ్ద కాలంగా రాజీలేని పోరాటాలు చేశాం. ఎన్నోసార్లు మిలిటెంట్ తరహా ఉద్యమాలు నిర్వహించి, ప్రభుత్వాలకు, అధికారులకు వినతిపత్రాలు సమర్పించాం. ఆ పోరాటాల ఫలితమే నేటి బ్రిడ్జి మంజూరు.దశాబ్దాల పోరాటానికి తోడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక కృషి వల్ల, వర్తమాన ప్రజాపాలన ప్రభుత్వం ఈ హై–లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. పనులు త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలు ఉండకూడదని, ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరగాలని స్పష్టం చేశారు. సిపిఐ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, జిల్లా నాయకులు అజయ్ సారథి, పెరుగు కుమార్, మండల కార్యదర్శి జి. వెంకన్నలతో పాటు స్థానిక నాయకులు ఎం. గిరి ప్రసాద్, బి. హరి, ఆర్. రమేష్, ఎం. లోకేష్, డి. జనార్ధన్, బి. వీరన్న, భీముడు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రేరణాత్మక శిక్షణ

**కేసముద్రం, జూలై 25(ప్రభాత గమనం):**

కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో శనివారం ప్రముఖ వ్యక్తిత్వ అభివృద్ధి నిపుణులు, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, హిప్నో మైండ్ వ్యవస్థాపకులు ఎం.ఎల్. రాజు విద్యార్థులకు ప్రత్యేక మోటివేషన్ మరియు వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్. రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సానుకూల దృక్పథం, సమయపాలన, నిరంతర సాధన ఎంతో అవసరమని వివరించారు. ప్రతి విద్యార్థిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి కష్టపడి పనిచేస్తే జీవితంలో అత్యున్నత విజయాలను సాధించవచ్చని ప్రేరణాత్మకంగా వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడిక, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని అన్నారు. ఇటువంటి మోటివేషన్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.




# పంట మార్పిడితోనే రైతులకు మేలు



- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, జూలై25(ప్రభాత గమనం):**

శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన గిరిజన రైతు బాదావత్ వీరన్న–బుజ్జి దంపతుల పొలంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పెసర విత్తనాలు వేసి పంట మార్పిడి విధానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు అవసరమైన సలహాలు అందించాలని ఆదేశించారు. వాతావరణ మార్పులు, అకాల వర్షాలు మరియు 'సూపర్ ఎల్–నినో' వల్ల ఏర్పడే వర్షాభావ పరిస్థితులను తట్టుకోవడానికి రైతులందరూ పంట మార్పిడి పద్ధతులను పాటించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కేవలం వరి, మొక్కజొన్నలకే పరిమితం కాకుండా పప్పు దినుసులు, నూనె గింజలు (కుసుమ, ఆయిల్ పామ్, నువ్వులు), కూరగాయల సాగుపై దృష్టి సారించాలి. ప్రతి రైతు తమ భూమిని భాగాలుగా చేసి వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలు పండించాలన్నారు. జిల్లాలో నూతన ప్రాజెక్ట్ ద్వారా ప్రతి గ్రామంలో అన్ని రకాల పోషకాహార పంటలు పండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. విబిజిరామ్ (ఉపాధి హామీ) పథకంలోని యానిమల్ హెల్త్ క్లినిక్స్ సౌకర్యాన్ని ఉపయోగించి, కుక్కల మాదిరిగానే కోతులకు కూడా 'స్టెరిలైజేషన్' చేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని అన్నారు. అధిక యూరియా, పురుగుమందుల వాడకం వల్ల ఆహారంలో పోషకాలు తగ్గి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోందని. రైతులు సామాజిక బాధ్యతతో ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఆరోగ్యకరమైన పంటలను పండించాలి. తక్కువ రసాయనాలు వాడే రైతుల ఉత్పత్తులకు నగరాల్లో మంచి మార్కెటింగ్ కల్పిస్తామని అన్నారు. అవసరం లేని పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి వేల కోట్లు వెచ్చించే బదులు, ఆ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, మంచి పాఠశాలలు, కళాశాలలు నిర్మించుకోవచ్చని కలెక్టర్ అన్నారు. రైతులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆలోచించి, ప్రభుత్వానికి సహకరిస్తూ లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు. పంట మార్పిడి అవగాహన కార్యక్రమంలో భాగంగా భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి– భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం, బెంగళూరు వారిచే రూపొందించబడిన నల్ల తామర పురుగులు తట్టుకునే అర్క తేజస్వి రకం విత్తనాలను రైతులకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతి మీద పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. మధ్య తెలంగాణ మండలి జిల్లాలకు సంబంధించి మిరప సాగు గురించి పరిశోధనలు జరుపుతున్న ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల వారిచే ఈ రకాన్ని 2022 సంవత్సరం నుండి రైతుల క్షేత్రాలు లో సాగు చేయించి ఎకరానికి 40 క్వింటాల్ వరకు మిరప దిగుబడి సాధించడం జరిగింది. 2026 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 250 ఎకరాలలో ఈ రకం విత్తనాన్ని రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. ఈ విత్తనాల పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో డా.ప్రశాంత్ ప్రధాన శాస్త్రవేత్త, హెచ్ఆర్ఎస్ మల్యాల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర, జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, మరిపెడ వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళి, మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ ప్రశాంత్ , కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్, ఉద్యాన శాస్త్రవేత్త ఎల్ సుహాసిని, వ్యవసాయ అధికారులు వీరా సింగ్, శ్రీదేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచ్ లచ్చుపతి, మరిపెడ మున్సిపల్ చైర్మన్, మండల అభివృద్ధి అధికారి, తాసిల్దార్, ఇరిగేషన్ అధికారులు, విద్యుత్ అధికారులు,ఉద్యాన అధికారులు శాంతిప్రియ, తదితరులు పాల్గొన్నారు.



# మిల్లులలో ధాన్యం పక్కదారి..?

- ప్రభుత్వం ఎన్ని నిబంధనలు తెచ్చినా మారని రైస్ మిల్లర్ల తీరు
- కోట్ల రూపాయల ధాన్యం కేటాయింపులు చేసినా పట్టించుకోని వైనం
- ధాన్యం కేటాయించినా కదలరు
- కష్టం మిల్లింగ్ కింద బియ్యం ఇవ్వరు




ప్రభుత్వం ఎన్ని నిబంధనలు తెచ్చిన రైస్ మిల్లర్లు మారడం లేదు.కోట్ల రూపాయల ధాన్యం కేటాయింపులు చేసిన పట్టించుకోవడం లేదు. కష్టం మిల్లింగు కింద కేటాయించిన ధాన్యంకు అనుగుణంగా బియ్యాన్ని అందించడం లేదు. కొంతమంది బియ్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటూ కోట్లు సంపాదిస్తున్నారు. అధికారులు ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చిన కొంతమంది మిల్లర్లు పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం బియ్యాన్ని కష్టం మిల్లింగు కింద ఎఫ్సీఐకి పంపడం లేదు. మిల్లర్లలో కదలిక లేకపోవడంతో మహబూబాబాద్ జిల్లాలో గత రబీ ఖరీఫ్ కు సంబంధించిన ధాన్యం కేటాయింపులపై అధికారులు తనిఖీలు చేపట్టారు. మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించడంతో పాటు కేటాయింపులకు అనుగుణంగా లేని వారికి నోటీసులను జారీ చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో ప్రతి సీజన్లో ధాన్యాన్ని మిల్లులకు కేటాయిస్తున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ కెపాసిటీకి అనుగుణంగా మిల్లులకు కేటాయిస్తున్నారు. కష్టం మిల్లింగ్ కింద నిర్ణీత సమయంలో బియ్యాన్ని అందించే విధంగా ఒప్పందాలు చేసుకుని ధరావత్ లేకుండానే మిల్లర్ల గ్యారెంటీతో ధాన్యాన్ని కేటాయిస్తున్నారు. గడిచిన కొన్నేళ్లుగా ధాన్యం కేటాయింపులు చేసినా కొంతమంది మిల్లర్లు బియ్యాన్ని నిబంధనలకు అనుగుణంగా అందించడం లేదు. బహిరంగ మార్కెట్లో డిమాండ్ ఉండటంతో కొంతమంది మిల్లర్లు కోట్ల రూపాయల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర, చత్తీస్ గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేసి కో ట్ల రూపాయలను వెనకేసుకుంటున్నారు. అసోసియేషన్ లో చక్రం తి ప్పుతూ ప్రజాప్రతినిధుల అండదండలతో వాయి దా వేస్తున్నారు. ఏళ్ల తరబడి నెట్టుకొస్తున్నారు. కేసము ద్రం మండల పరిధిలో 2021 నుంచి 2024 వరకు ఖరీఫ్ రబీ సంవత్సరానికి సంబంధించి కొన్ని మిల్లుల 32 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. వీటిని వసూలు చేయడం అధికారులకు కత్తి మీద సాములా మారింది. పూర్తిస్థాయిలో కష్టం మిల్లింగ్ కింద కేటాయించిన ధాన్యానికి అనుగుణంగా బియ్యం కేటాయించలేదు.

### - మంత్రులను ప్రజాప్రతినిధులను కలుస్తూ:

మిల్లర్లు వాయిదాలు వేస్తుండడం గత ఖరీఫ్ రబీలో కేటాయించిన ధాన్యానికి అనుగుణంగా కష్టం మిల్లింగ్ కింద బియ్యాన్ని ఇవ్వలేదు. చాలా మిల్లులు ఇప్పటివరకు ఎఫ్సీఐకి పెట్టకపోవడంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గడిచిన కొన్ని రోజులుగా రైస్ మిల్లులో పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు పౌరసరఫరాల సంస్థ అధికారులు కూడా తనిఖీలు చేస్తున్నారు. వీరితో పాటు విజిలెన్స్ అండ్ ఫోర్స్‌మెంట్ అధికారులు కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు.మహబూబాబాద్ జిల్లాలో 100 మిల్లులకు పైగా రైస్ మిల్లులు ఉన్నాయి. వీటన్నింటి పరిధిలో తనిఖీలు చేయడంతో పాటు కేటాయింపులకు అనుగుణంగా ధాన్యం బియ్యం ఉన్నాయా లేవో పరిశీలిస్తున్నారు. వాటికి సంబంధించి వివరాలు తీసుకోవడంతో పాటు తేడాలు ఉన్న మిల్లులకు నోటీసులు ఇవ్వడంతో పాటు చర్యలకు సిద్ధమవుతున్నారు. నిర్ణీత సమయంలో బియ్యాన్ని అందించాలని ఆదేశాలు ఇస్తున్నారు.కేసముద్రం, గూడూరు,నెల్లికుదురు,కురవి,డోర్నకల్,దంతాలపల్లి,కొత్తగూడ,మరిపెడ మండలాల లోని పలు మిల్లులు 90 కోట్ల, 95 లక్షల 35 వేల 410 రూపాయలు బకాయిలు ఉన్నట్టు అధికార వర్గాలు చెపుతున్నాయి.అంతే కాకుండ కేసముద్రం మండలంలో ఇటీవలే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ చేసిన తనిఖీలలో ధాన్యం అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. కేసముద్రం మండలంలోని పలు మిల్లులలో తనిఖీలు మొదలు కావడంతో రైస్ మిల్లర్ అసోసియేషన్ నేతలు కదిలారు. ప్రజా ప్రతినిధులను మంత్రులను కలుస్తూ ఇబ్బందులు లేకుండా చూసుకునేందుకు పైరవీలు చేస్తున్నారు.తనిఖీలను ఆపడంతో పాటు పాత వాటికి కూడా సమయం ఇవ్వాలని కోరుతున్నారు.కొంతమంది మిల్లర్లు ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకొని కోట్ల రూపాయలు సంపాదించారు. వారం రోజులుగా జరుగుతున్న మిల్లుల తనిఖీలతో ఆందోళన చెందుతున్న మిల్లర్లు ఏకమై ప్రయత్నాలు చేస్తున్నారు. అధికారులు మాత్రం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ తనిఖీలు చేస్తున్నట్లు డీఎస్ఓ రమేష్ తెలిపారు. తమ పరిధిలోని మిల్లులలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. విజిలెన్స్ అధికారులు నిబద్ధతతో పూర్తిస్థాయిలో తనిఖీలు చేస్తే అసలు విషయం బయటపడే అవకాశం ఉంది. మరి ఆ దిశగా అధికారులు అడుగులు వేస్తారా లేదా వేచి చూడాల్సిందే మరి.

—మహబూబాబాద్, జూలై 25(ప్రభాత గమనం)



Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374